అవసరమైన వారికి చేయగలిగిన సాయం చేయడంలోనే ఆనందం:రాజనేని

విశాలాంధ్ర-చిల్లకూరు: అకస్మాత్తుగా ప్రమాదం జరిగి పనులకు వెళ్లేలేక ఇబ్బందులు పడుతున్న గిరిజన యువకుడు తిరుమల శెట్టి సురేష్ విషయం తెలియడంతో రాజనేని ఛారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు, నిర్వాహకులు రాజనేని శ్రీనివాసులు నాయుడు, శనివారం బాధితునికి 20 వేల రూపాయలను నగదుగా అందచేయడం జరిగింది అని తెలిపారు. వీరి కుటుంబానికి అండగా ఉంటామని, వీరి వైద్యపరమైన అవసరాలకు సహకారాన్ని ఇస్తామని చెప్పారు.

శ్రీ కపిలేశ్వరాలయంలో వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి పర్వదినాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా క్యూలైన్లు, చలువపందిళ్లు, పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు. ఆలయంలో ఉదయం 5.30 గంటలకు సర్వదర్శనం ప్రారంభమైంది. పెద్దసంఖ్యలో భక్తులు శ్రీ కపిలేశ్వరస్వామి, శ్రీకామాక్షి అమ్మవారిని దర్శించుకున్నారు.వేడుకగా భోగితేరు ఊరేగింపు బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం 8 నుండి 10 గంటల వరకు భోగితేరుఊరేగింపు వేడుకగా జరిగింది. భజనమండళ్ల కోలాటాలు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో రథోత్సవం కోలాహలంగా జరిగింది. ఆత్మ రథికుడు. శరీరమే రథం. బుద్ధి సారథి. మనస్సు పగ్గం. ఇంద్రియాలే గుర్రాలు. విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూలశరీరం వేరని, సూక్ష్మ శరీరం వేరని, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. ఆ తరువాత ఉదయం 10.30 నుండి 11.30 గంటల వరకు అర్చకులు స్నపన తిరుమంజనం నిర్వహించారు. శ్రీసోమస్కందమూర్తి, శ్రీ కామాక్షి దేవి అమ్మవారికి పాలు, పెరుగు, తేనె, పంచ్లరసాలు, చందనంతో అభిషేకం చేశారు. స్వామి, అమ్మవార్లకు ఉపచారాలు నిర్వహించారు. ఫిబ్రవరి 19న శివపార్వతుల కల్యాణం శ్రీ కామాక్షి సమేత కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి మరుసటి రోజైన ఆదివారం శివపార్వతుల కల్యాణమహోత్సవం జరుగనుంది. సాయంత్రం 6 నుండి రాత్రి 7 గంటల వరకు ఆర్జితసేవగా ఈ కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తారు. గృహస్తులు(ఇద్దరు) అప్పటికప్పుడు రూ.250/- చెల్లించి టికెట్ కొనుగోలు చేసి కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు లడ్డూ ప్రసాదం బహుమానంగా అందజేస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ దేవేంద్ర బాబు, ఏఈఓ పార్థసారథి, సూపరింటెండెంట్ భూపతి, టెంపుల్ ఇన్స్ పెక్టర్లు శ్రీ రవికుమార్, బాలకృష్ణ, విశేషంగా భక్తులు పాల్గొన్నారు.

వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి వేడుకలు

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి ప్రకాశం మున్సిపల్ పార్క్ లో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినాన పరమశివుడికి ప్రత్యేక పూజలు అభిషేక అలంకారాలు నిర్వహించారు. పాలు పెరుగు నెయ్యి తేనె విభూది పంచామృతం పసుపు చందనం తదితర సుగంధద్రవ్యాలతో పరమశివుడి విగ్రహానికి అభిషేకం నిర్వహించారు. పూజారులు గృహస్థులకే సంకల్పం చెప్పించి మహాశివరాత్రి పర్వదిన విశిష్టతను వివరించారు. అనంతరం భక్తులందరికీ ప్రసాద వితరణ చేశారు. మున్సిపల్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటరెడ్డి, కార్యదర్శి గోపీనాథ్, ట్రెజరర్ జగన్నాథం, ఉపాధ్యక్షులు జాయింట్ సెక్రెటరీ కోలా లక్ష్మీపతి, చంద్రకాంత్, మధుబాబు, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, టీ దాసు, కేశవులు,తదితరులు పాల్గొన్నారు.

ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవ శిబిరాన్ని నిర్వహిస్తాం

విశాలాంధ్ర- తిరుపతి : దేశంలోని పదిహేడు డైరక్టరేట్‌లు ఒక్కకటి దాదాపు 112 మంది క్యాడెట్‌లను రేపబ్లిక్ డే వేడుకలకు పంపుతాయి మరియు ఈక్వెస్ట్రియన్ ఈవెంట్‌లలో పోటీపడే 10 మంది క్యాడెట్‌లు కూడా పాల్గొంటారు. 2023 రిపబ్లిక్ డే క్యాంప్‌లో, తిరుపతిలోని గ్రూప్‌కు చెందిన 09 మంది క్యాడెట్లు తెలుగు రాష్ట్రాల డైరెక్టరేట్ కి ప్రాతినిధ్యం వహించారు.రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొనడమే కాకుండా, 17 స్క్వాడ్రన్‌లు మరియు 5 రెజిమెట్‌లతో పోటీపడిన 2 రిజిమెంట్ తిరుపతికి చెందిన 04 మంది క్యాడెట్‌లు ప్రతిష్టాత్మక ఈవెంట్‌లో 01 బంగారు, 01 రజత మరియు 03 కాంస్య పతకాలను గెలుచుకున్నారు.ఈ క్యాడెట్‌లను ప్రోత్సహించడానికి ఎన్‌సిసి నగర్‌లో ఒక సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది, దీనిలో ఈ క్యాడెట్‌ల వెనుక ఉన్న వారిని ప్రోత్సహిచిన , వారి తల్లిదండ్రులను కూడా ఆహ్వానించారు.తిరుపతి ఎన్‌సిసి గ్రూప్ కమాండర్ కల్నల్ యోగేష్ దుంగరకోటి క్యాడెట్‌లను మరియు వారి తల్లిదండ్రులను సత్కరించారు. ఇలాంటి ప్రతిభ మరియు వారి ఎదుగుదల కోసం స్కాటింగ్‌లో చురుకుగా పాల్గొనాలని కమాండర్ క్యాడెట్‌లను మరింత ప్రోత్సహించారు.

శాంత స్ఫూర్తి సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర- తిరుపతి : మహాశివరాత్రి సందర్భంగా ఈరోజు శాంత స్ఫూర్తి సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం శ్రీ కపిలేశ్వర స్వామి సన్నిది, (నంది సర్కిల్) వద్ద ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా శ్రీ రామకృష్ణ ఓ ఎస్ డి(తితిదే) గారు మరియు తితిదే ఉద్యోగులు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది.శాంత స్ఫూర్తి సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు లోకాచారి సురేష్ బాబు ఒక ప్రకటనలో ఈ అన్నదాన కార్యక్రమమునకు భక్తులు అన్న ప్రసాదం 1500 మంది పైచిలుకు భక్తులు స్వీకరించారని మరియు ఈ యొక్క కార్యక్రమం కు విచ్చేసిన ముఖ్య అతిథులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

స్థానికులకు టిక్కెట్ల పంపిణీ అస్థవ్యస్థం

శివరాత్రి రోజు గందరగోళం -భక్తులకు తప్పని ఇక్కట్లు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : మహా శివరాత్రి ఉత్సవాల్లో స్థానికులకు నాయకులు అధికారులు చుక్కలు చూపించారు... ప్రతి ఏడాది మహాశివరాత్రి ఉత్సవం ముందు రోజు స్థానికులకు టిక్కెట్లను తక్కువ ధరకు అందిస్తుంటారు. ఇది ప్రతి ఏటా ఆనవాయితీగా వస్తుంది. ఎంతో మంది స్థానికులు ఈ అవకాశాన్ని వినియోగించుకొంటుంటారు. అయితే ఈ ఏడాది మాత్రం భక్తులకి టిక్కెట్లను ఇవ్వటంలో ఆలయ అధికారులు సవాలక్ష ఆంక్షలు పెట్టి నరకం చూపించారు. రెండు రోజుల ముందు టికెట్స్ ఇవ్వాల్సిందిపోయి ఉత్సవం ఒక రోజు ముందు ఏదో ఇచ్చామా అనేవిధంగా చేశారు. ఉదయం ఆధార్ కార్డు ని సాకుగా పెట్టి తిరిగి మధ్యాహ్నం లేకుండా కొంతసేపు ఇచ్చి ఆతరువాత పూర్తిగా నిలిపేశారు. క్యూలైన్లలో వందలాది మంది సాయంత్రం నుంచి రాత్రి వరకు వేచిచూసినా పట్టించుకొనే దిక్కులేకుండా పోయింది. పైగా నాయకులకి మాత్రం వారుకోరుకొన్న టిక్కెట్లను ఇష్టం వచ్చినట్టు అందచేశారనే ఆరోపణలు వినిపించాయి. సాయంత్రం 5గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు స్థానికులు క్యూలైన్లలో నిలబడలేక అవస్థలు పడ్డారు. అసలు ఇస్తారో లేదో కూడా చెప్పే వారు లేకుండా పోయారు. నాయకులు ఇష్టమొచ్చినట్లు తమకు నచ్చిన వారికి వీఐపీల పాసులు కేటాయించుకున్నారని స్థానిక భక్తులు మండిపడ్డారు. టిక్కెట్లను సైతం తమ మందిమార్బాలకు ఇబ్బుముబ్బుడిగా ఇచ్చేశారు. కింది స్థాయి నాయకుల నుంచి పై స్థాయి వరకు వీఐపీల పేరుతో ఆలయంలో గందరగోళం సృష్టించారు. ఇక ఆలయంలో ప్రతి నాయకుడు ఒక వీఐపీలుగా అవతారం ఎత్తారు. ఇష్టమొచ్చినట్లు వీఐపీ పాసులు కేటాయించారు. మీడియాకు లెక్కకు మించి ఆంక్షలు పెట్టారు. ఉత్సవాన్ని బాధ్యతగా నిర్వహించాల్సిన అధికారులు పూర్తిగా చేతులు ఎత్తేశారనే అపవాదు మూటకట్టుకొన్నారు.. మొత్తం పరిపాలనను నాయకులు తమచేతుల్లోకి తీసుకొని అధికారులని పూర్తిగా డమ్మీలుగా మార్చేశారని విమర్శలు చోటు చేసుకొన్నాయి. చిన్న పాటి నిర్ణయమైనా నాయకులు చెప్పిందే జరిగింది తప్ప అధికారులు చేసింది మాత్రం ఏమి లేదని విమర్శలు వచ్చాయి.

కామాక్షి సమేత మూలస్థానేశ్వర స్వామి వారిని దర్శించుకున్న కలెక్టర్

ప్రధానమంత్రి బాల పురస్కార గ్రహీత -2023 కుమారి గౌరవిరెడ్డిని సత్కరించిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : గాజులమండెం, ఫిబ్రవరి 18 : మహాశివరాత్రి పురస్కరించుకుని శనివారం రాత్రి కామాక్షి సమేత మూలస్థానేశ్వర స్వామి వారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ కె. వెంకట రమణా రెడ్డి దంపతులు, ఈఎంసి క్లస్టర్ సీఈవో గౌతమి దంపతులు. గాజులమండెం చేరుకున్న జిల్లా కలెక్టర్ దంపతులకు ఆలయ అర్చకులు స్థానికులు పూర్ణకుంభ స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాశివరాత్రి గ్రామస్తులకు శుభాకాంక్షలు. ఈ ఆలయమును పునరుద్ధరించిన ధనంజయ రెడ్డికి ధన్యవాదాలు, ప్రజలు ఆధ్యాత్మిక వైపు మళ్లించడానికి ఇలాంటి కార్యక్రమాలు చేయడం సంతోషం.వేంపాటి చిన్న సత్యం శిష్యుల వద్ద భరతనాట్య నేర్చుకుని అనేక అవార్డులను అందుకున్న చిన్నారికి శుభాకాంక్షలు. భరతనాట్యం పుట్టిన ప్రదేశంలో గురువుల వద్ద నేర్చుకొని నేడు అత్యంత ప్రాముఖ్యత కలిగిన అవార్డును గత మాసం జనవరి 23న గౌరవ భారత రాష్ట్రపతి నుండి అందుకున్నందుకు మరోసారి ఆశీస్సులు.గాజుల మండ్యం పేరును ప్రపంచ దేశాలు తెలుసుకునేలా చిన్నారి 315 ప్రదర్శనలు ఇవ్వడం గర్వించదగ్గ విష యం.గతంలో ప్రజల జీవనం గాజుల తో ముడిపడి ఉండడంతో గాజుల మండ్యం గా ఉన్న పేరును ప్రస్తుతం మాండవ్య మహర్షి పురం గా మార్చాలని జిల్లా కలెక్టర్ వారికి వినతులను సమర్పించారు కుమారి గౌరవిరెడ్డిని సన్మానించిన జిల్లా కలెక్టర్ దంపతులు.కుమారి గౌరవిరెడ్డి సాధించిన రికార్డులు - లి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ - మహాబృందనాట్యం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ - అతిపెద్ద కత్తి నృత్యం భరతనాట్యంఆసియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ - అతిపెద్ద స్వోర్డ్ డ్యాన్స్ భరతనాట్యం ఇండియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ - అతిపెద్ద స్వోర్డ్ డ్యాన్స్ భరతనాట్యం భారత్ వరల్డ్ రికార్డ్స్ - శాస్త్రీయ నృత్యంలో అచీవ్మెంట్ టాలెంట్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ - టెంపుల్ డ్యాన్స్, సింహానందిని ఇలా ఎన్నో అవార్డులు రివార్డులుఈ కార్యక్రమంలో ధనంజయ రెడ్డి ధన కుమార్ రెడ్డి జగదీశ్వర్రెడ్డి యాదవేంద్ర స్థానికులు , భక్తులుపాల్గొన్నారు.ఉదయం సురుటుపల్లి, గుడిమల్లం శివాలయాలను దర్శించుకున్నారు.

ఘనంగా శశి విద్యాసంస్థల ప్రథమ వార్షికోత్సవం

విశాలాంధ్ర-తిరుపతి క్రైమ్ : తిరుపతి తన పల్లిలో మెరుగైన విద్యను అందిస్తూనా శశి విద్యాసంస్థల ప్రథమ వార్షికోత్సవం ఆయుధ 223 నీ అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతా జిల్లా జాయింట్ కలెక్టర్ డీ.కే.బాలాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైంటిస్ట్ దగ్గర అటెండర్ గా పనిచేస్తూ పీహెచ్డీ పూర్తిచేసుకుని బ్యూటీ క్రీములు తయారీ కంపెనీ పెట్టి మిలినియర్గా మారిన చేతన్ సిన్హా, అలాగే దూరవిద్య ద్వారా డిగ్రీ పూర్తి చేసుకొని రాత్రిపూట బ్యాంక్ ఎటిఎంలో సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తూ, పగటిపూట కోచింగ్ తీసుకొని ఐఏఎస్ సాధించారు నా బ్యాచ్మెంట్ బాలగురు. అన్ని సౌకర్యాలు కలిగిన పాఠశాలలో చదువుతున్న మీరు దృఢమైన సంకల్పం ఉంటే ఏదైనా సాధించగలరని విద్యార్థులను ప్రోత్సహించారు. అనంతరం తిరుపతి ఇంటెలిజెన్స్ ఎస్పి డాక్టర్ కేవీ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులకు శ్రమించడం తమ పనులు తామే చేసుకోవడం అలవర్చుకోవాలని బాధ్యతలు, విలువలను నేర్పాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జీఎస్ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తల్లిదండ్రులకు ఉంటే సరిపోదని విద్యార్థులకు సైతం ఉండాలని , విలువలతో కూడిన విద్య అందించాలని తెలియజేశారు. విద్యాసంస్థల చైర్మన్ బూరుగుపల్లి రవికుమార్ మాట్లాడుతూ మనం పని చేయడం, పిల్లలతో పని చేయించడం చాలా ముఖ్యమని, మన పిల్లల దృష్టిలో మనం హీరోలుగా, ఆదర్శవంతులుగా ఉండాలని కోరారు.అనంతరం విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీరామరాజ్యం నృత్య రూపకాన్ని చూసి అతిథులు సైతం తన్మయం చెందారు. చివరగా డైరెక్టర్ బూరుగుపల్లి కిరణ్ కుమార్ అతిథులకు, కళాశాల బృందానికి, విద్యార్థి విద్యార్థులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బురుగుపల్లి లక్ష్మి సుప్రియ, బురుగుపల్లి కిరణ్ కుమార్,డాక్టర్ మన్నెం వెంకటేశ్వరావు,సి.ఈ.ఓ హరినాద్ రెడ్డి,ఎస్ వి జి ప్రసాద్,ప్రిన్సిపల్ బేబీ మల్లిక,తదితరులు పాల్గొన్నారు.

నాగాలమ్మ ఆలయ ఆధునీకరణకు

ఎమ్మెల్యే చెవిరెడ్డి అంగీకారం

- అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశం

- భక్తుల సౌకర్యార్థం మౌళిక సదుపాయాలు

విశాలాంధ్ర -చంద్రగిరి: చంద్రగిరిలో పురాతన కాలం నాటి శ్రీ నాగాలమ్మ ఆలయం ఆధునికీకరణకు స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అంగీకరించారు. శనివారం మహా శివరాత్రి పర్వదినాన ఆలయం వద్దకు వెళ్లిన ఎమ్మెల్యే చెవిరెడ్డిని అక్కడి మహిళలు ఆలయం బాగు చేయాలని అభ్యర్థించారు. ఈ మేరకు స్పందించిన ఆయన చంద్రగిరి మండల జడ్పీటీసీ యుగంధర్ రెడ్డి, ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డిలతో ప్రత్యేకంగా చర్చించారు. నాగాలమ్మ ఆలయం ఆధునీకరణ, మరుగుదొడ్లు, స్నానపు గదులు, పొంగళ్లు పెట్టడానికి అనువుగా శాశ్వత నిర్మాణాలు చేయిస్తామని చెప్పారు. ఇందు కోసం స్థానిక ఇంజనీరింగ్ అధికారులతో అంచనాలు సిద్ధం చేసి వీలైనంత త్వరగా తనకు పంపాలని సూచించారు. ఎంతో మంది తమ కులదైవంగా పూజించే నాగాలమ్మ ఆలయం వద్ద భక్తులకు సరిపడ అన్ని సౌకర్యాలు కల్పించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే చెవిరెడ్డి స్పష్టం చేశారు. దీంతో అక్కడి మహిళలు సంతృప్తి వ్యక్తం చేశారు.

హత్యరాల బ్రహ్మోత్సవాలు వైభోగమే

విశాలాంధ్ర -రాజంపేట: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన హత్యరాలలో శనివారం శ్రీ శ్రీ శ్రీ కామాక్షి సమేత త్రే తేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. స్వామివారిని దర్శించుకునేందుకు వేకువ జామునే జిల్లా వ్యాప్తంగా నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దర్శనం కోసం క్యూలైన్లో ఎగబడ్డారు. ఆలయ చైర్మన్ వెలగచర్ల వెంకటసుబ్బారెడ్డి భక్తుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. క్యూ లైన్ లో ఉన్న భక్తులకు అడుగడుగునా దాతలు త్రాగునీటి ప్యాకెట్లను అందజేశారు. ఆలయ ప్రాంగణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు డి.ఎస్.పి శివ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో దాతలు భారీగా అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. రెవిన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ అన్ని శాఖల అధికారులు సమిష్టి కృషితో పనిచేస్తూ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేస్తున్నారు. బహుదానది వద్ద స్నానాలు చేసే భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి బందోబస్తుని ఏర్పాటు చేశారు. భక్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

స్వామివారిని దర్శించుకున్న ప్రముఖ నేతలు:

అత్తిరాల బ్రహ్మోత్సవాల్లో భాగంగా కామాక్షి సమేత తేతేశ్వర స్వామిని దర్శించుకునేందుకు వచ్చిన జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు గాలివీటి మదనమోహన్ రెడ్డి, వైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆకేపాటి మురళి రెడ్డి, నందలూరు వైఎస్ఆర్సిపి నాయకులు మేడా విజయ భాస్కర్ రెడ్డి, యువ నాయకులు మేడా విజయ శేఖర్ రెడ్డి లకు ఆలయ చైర్మన్ వెలగచర్ల వెంకటసుబ్బారెడ్డి సాంప్రదాయపద్ధంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వారిని ఘనంగా సత్కరించారు.

అధికారుల సమిష్టి కృషితో భక్తులకు అన్ని ఏర్పాట్లు:

రాజంపేట సబ్ కలెక్టర్ పర్వాన్ అహ్మద్ ఖాన్ ఆదేశాల మేరకు అన్ని శాఖల అధికారులు అత్తిరాల బ్రహ్మోత్సవాల్లో పాల్గొని జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, విద్యుత్, పారశుద్ధ్యం తదితర అన్ని వసతులను కల్పించారు. రాజంపేట తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి పర్యవేక్షణలో రెవిన్యూ సిబ్బంది విధులను నిర్వర్తిస్తున్నారు.

భారీ బందోబస్తు ఏర్పాటు:

బ్రహ్మోత్సవాల్లో భాగంగా అత్తిరాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు డీఎస్పీ శివ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. సిసి కెమెరాల పర్యవేక్షణలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. భక్తుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. దొంగతనాలు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు మైక్ ద్వారా భక్తులకు అవగాహన కల్పిస్తున్నారు. రూరల్ సీఐ పుల్లయ్య, ఎస్సై భక్తవత్సలం ఆధ్వర్యంలో ట్రాక్ సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

శివనామ స్మరణలతో మ్రోగిన హత్యరాల:

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అత్తిరాల శైవ క్షేత్రం శివనామ స్మరణతో మ్రోగింది. తెల్లవారుజామునుండే భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకునేందుకు క్యూలైన్లో ఎగబడ్డారు. చిన్న పెద్ద అనే తారతమ్య బేధం లేకుండా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు అభిషేకాలు చేసి కానుకలను చెల్లించుకున్నారు.

తిరుమలలో క్షేత్రపాలకుడికి వేడుకగా అభిషేకం



విశాలాంధ్ర - తిరుపతి : తిరుమలలోని గోగర్భం సమీపంలో గల రుద్రుని రూపమైనక్షేత్రపాలకుడికి శనివారం నాడు వేడుకగాఅభిషేకం జరిగింది. తిరుమల క్షేత్రానికి పాలకునిగా ఉన్న రుద్రునికి మహాశివరాత్రి సందర్భంగా ప్రతిఏటా అభిషేకం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా శ్రీవారి ఆలయం నుండి ఆలయ మర్యాదలతో అధికారులు, అర్చకులు క్షేత్రపాలక శిల వద్దకు చేరుకున్నారు. పాలు, పెరుగు, చందనం, పన్నీరు, కొబ్బరినీళ్లు తదితర ద్రవ్యాలతో విశేషంగాఅభిషేకంచేశారు. ఆ తర్వాత నైవేద్యం సమర్పించారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ పేష్కార్ శ్రీహరి, ఇతర సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

శివనామ స్మరణతో మారుమోగిన శివాలయాలు

విశాలాంధ్ర-చిల్లకూరు: మండల పరిదిలోని యేరూరు శ్రీ కాళహస్తీశ్వరునికి , లింగవరం శ్రీ వ్యాఘ్రుశ్వేరునికి , బూదనం శ్రీ భవాని సమేత మల్లిఖార్జున స్వామి , నెలబల్లి-రెట్టపల్లి శివాలయాలలో శనివారం అభిషేకాలు, అభిషేకపూజలు ఆయా ఆలయాల అర్చకులు భక్తి, శ్రద్దలతో నిర్వహించారు. బూదనం ఆలయ పూజారి మఠం ఓం నమశ్శివాయ శివునికి అన్నాభిషేక పూజ చేసారు. గోపూజ జరిగింది. నెలబల్లి-రెట్టపల్లి శివాలయం లో భారీ అన్నదానం కార్యక్రమం తిరుమల క్యాటరింగ్ అధినేత బాబూరావు దాతృత్వంలో ఆలయ నిర్వాహకులు కటికాల వీరేంద్ర, చీపినేటి అన్వేష్ మరియు సూళ్ళూరు చంద్రశేఖర్ లు ఏర్పాటు చేశారు.

శివనామ స్మరణలతో మారు మ్రోగిన ఆలయాలు

విశాలాంధ్ర-కోట: మహాశివరాత్రి పర్వదినాన పురస్కరించుకొని మండలంలోని పలు ఆలయాలు శనివారం శివనామస్మరణలతో మారుమోగాయి ఈ సందర్భంగా కోటలోని శ్రీ కామాక్షి దేవి సమేత సోమేశ్వర స్వామి ఆలయం,కోటమ్మ దేవస్థానం ఆలయఆవరణలో గల భవాని శంకర స్వామి, గూడలిలో వెలసిన శ్రీకామాక్షి దేవి సమేత సంగమేశ్వర స్వామి,గూడలి తిప్పపై వెలసి ఉన్న పర్వతవర్ధిని సమేత భీమేశ్వరస్వామి,పుచ్చలపల్లి గ్రామంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసన్నాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి,అల్లంపాడు గ్రామంలో శ్రీకామాక్షిదేవి సమేత అగస్త్యేశ్వరస్వామి ఆలయాలలో అలాగే పలుగ్రామాల్లో ఉన్న శివాలయాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈసందర్భంగా ఆయా ఆలయాలలో అర్చకులు రుద్రాభిషేకాలు, పంచామృతాభిషేకాలు,వివిధ రకాల పుష్పాలతో అలంకరించి పూజలు చేసారు.కోటలోని భవాని శంకర్ ఆలయంలో నల్లపురెడ్డి జగన్మోహన్ రెడ్డి దంపతులు పాల్గొని పూజలు చేశారు, అల్లంపాడులోని శ్రీ కామాక్షి దేవి సమేత అగస్త్యేశ్వర స్వామి పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి హేమ సుస్మిత దంపతులు ఉభయకర్తలగా వ్యవహరించి పూజలు చేశారు అలాగే గూడలిలోని శ్రీకామాక్షి దేవి సమేత సంగమేశ్వర స్వామి ఆలయంలో గూడూరు శాసనసభ్యుడు వెలగపల్లి వరప్రసాద్ రావు,వైకాపా రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి,వైకాపా రాష్ట్ర సీఈసీ సభ్యులు కొడవలూరు ధనుంజయ రెడ్డి,స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మేరీగ మురళి పాల్గొని పూజలు చేశారు.ఆయాఆలయాల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయకమిటీ నిర్వాహకులు చర్యలు తీసుకొన్నారు.అన్నదానాకార్యక్రమాలు ఏర్పాటుచేశారు.ఈ కార్యక్రమంలో కొడవలూరు భక్తవత్సల రెడ్డి,దేవారెడ్డి నాగూర్ రెడ్డి,వేమారెడ్డి షనిల్ రెడ్డి,నేదురుమల్లి హరిచంద్ర రెడ్డి పాల్గొన్నారు.

కారును ఢీకొన్న బస్సు-శ్రీవారి భక్తుడు మృతి

ముగ్గురికి గాయాలు

విశాలాంధ్ర- చంద్రగిరి : పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారి వరుస ప్రమాదాలతో రక్తసిక్తం అవుతోంది. గత పది రోజుల క్రితం ఒక కారు డివైడెడ్ ఢీకొనడంతో ఐదు మంది మృతి చెందారు. అలాగే నాలుగు రోజుల క్రితం బోడింబాయి వద్ద ఒక కారు డివైడెడ్ ఢీకొనడంతో ఏడు మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఇలాంటి ఘటన శనివారం వేకువజామున కారును బస్సు ఎనుక భాగం ఢీకొనడంతో ఒకరు మృతి



చెందగా ముగ్గురికి గాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పాండిచ్చేరి నుంచి రాజశేఖర్ కుటుంబ సభ్యులు తిరుమలకు కారులో వస్తున్నారు. శనివారం తెల్లవారి జామున 5 గంటల సమయంలో పనభాగం సమీపంలో వెనుక భాగంలో వస్తున్న కర్నాటక ఆర్టీసీ బస్సు అతివేగంగా వచ్చి కారును ఢీకొంది. దీంతో కారు రెండు పల్టీలు కొట్టింది. కారులో ప్రయాణిస్తున్న రాజశేఖర్ ప్రమాదం జరిగిన చోట మృతిచెందగా, మరో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని 108 అంబులెన్స్ ద్వారా తిరుపతి రూయ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలం చేరుకున్న చంద్రగిరి పోలీసులు మృతదేహాన్ని శవ పరీక్షల నిమిత్తం శ్రీ వెంకటేశ్వర మెడికల్ కళాశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

చిత్తూరులో టిడిపి నిరసన

విశాలాంధ్ర - చిత్తూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తూర్పు గోదావరి జిల్లా అనపర్తి లో చేపట్టిన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకొని లాటి చార్జ్ చేయడాన్ని నిరసిస్తూ శనివారం చిత్తూరులో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ దొరబాబు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కళ్ళకు గంతలు కట్టుకుని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు . ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని పరిరక్షించాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని తీర స్థాయిలో మండిపడ్డారు. అనపర్తి లో చంద్రబాబు నాయుడు కార్యక్రమాన్ని అడుగడుగునా అడ్డగించి కార్యకర్తలపై లాఠీ ఛార్జ్ చేయడం దారుణం అన్నారు. చంద్రబాబు నాయుడు కార్యక్రమానికి ముందుగా అనుమతి ఇచ్చి తర్వాత పోలీసుల అడ్డు చెప్పడం దుర్మార్గమన్నారు. జెడ్ ప్లస్ కేటగిరి కలిగిన చంద్రబాబు నాయుడు పర్యటనలో ట్రాఫిక్ ను నియంత్రించాల్సిన పోలీసులే బారిగెట్లు పెట్టి అడ్డుకోవడం విచారకరమన్నారు. ప్రభుత్వ పెద్దలకు తలొగ్గి పోలీసులు చట్టాలకు వ్యతిరేకంగా వ్యవహరించాలన్నారు. ఇలాంటి చర్యలతో రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింద న్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాక్షిగా ప్రజాస్వామ్యానికి పాత ర వేస్తున్న ఈ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ ప్రజాస్వామ్య వాదులు రాష్ట్ర ప్రజలు ఈ అరాచకాలకు ముగింపు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ కటారి హేమలత టిడిపి నేతలు మోహన్ రాజ్ పలువురు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

శివనామస్మరణతో పులకించిన మొగిలి

విశాలాంధ్ర - బంగారుపాళ్యం: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మొగిలీశ్వరాలయం శనివారం శివనామస్మరణతో పులకించింది. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం ఉదయం పూతలపట్టు ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు స్వామివారికి కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం తరపున పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు ఆలయంలో దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలను అందించారు. మహాశివరాత్రి సందర్భంగా మొగిలీశ్వరుని దర్శించుకునేందుకు జిల్లా నుండే కాక పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు కర్ణాటకలో నుండి సైతం భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడంతో ఆలయం జనంతో కిక్కిరిసింది. ఆలయ చైర్మన్ ఎం బి విజయ్ కుమార్, ఈవో మునిరాజా లు ఏర్పాట్లను పర్యవేక్షించారు. స్థానిక సీఐ నరసింహారెడ్డి ఎస్సై మల్లికార్జునరెడ్డిలు పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు.

అగస్త్యేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి పెద్దిరెడ్డి

విశాలాంధ్ర పుంగనూరు:- మండలంలోని నెక్కుంది గ్రామంలో వెలిసిన శ్రీ అగస్త్యేశ్వర స్వామి నీ రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శనివారం రోజున మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకోని దర్శించు కోవడానికి విచ్చేయడంతో దేవాలయ శాఖ అధికారులు ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో మంత్రివర్యులకు స్వాగతం పలకడం జరిగింది స్వామివారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకోవడం జరిగింది అనంతరం కొండపైన రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు రాష్ట్రంలో ఉన్న ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకోవడం జరిగిందన్నారు అలాగే రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉంటూ 2024 ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులతోమరల అధికారాన్ని చేపట్టాలని కోరుకోవడం జరిగిందన్నారు ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులును కోరుతున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అందుబాటులో ప్యూరిఫయర్ తాగునీరు: జేపీ

విశాలాంధ్ర - రామకుప్పం: మండల పరిధిలోని కెంపసముద్రం గ్రామ సమీపంలో జేపీ వెల్నెస్ ఫౌండేషన్ అధినేత జయప్రకాష్ ఆధ్వర్యంలో శుద్ధి చేసిన నీటిని ప్రజలకు ఉచితంగా పంపిణీ చే సేందుకు వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తేవడం జరిగిందని జేపీ వెల్నెస్ ఫౌండేషన్ అధినేత జయప్రకాష్ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రజలకు వేసవి లో త్రాగునీటి కి ఇబ్బందులు లేకుండా తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు అదేవిధంగా శాంతిపురం మండల కేంద్రంలో నిరంతర అన్నదాన కార్యక్రమం నిర్వహించి నిరుపేదలకు రెండు పూటల భోజన సదుపాయం కల్పించి వారిని ఆదుకునేందుకు నిరంతరం తన వంతు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు ఇందులో భాగంగానే త్రాగునీటి సౌకర్యం కల్పించాలని కొంతమంది కోరిక మేరకు ప్యూరిఫయర్ త్రాగు నీటిని సరఫరా చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు అవసరమైన వారు తన ప్లాంట్ నుంచి త్రాగునీరు తీసుకుని వెళ్ళచ్చని ఆయన తెలిపారు.

శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు

విశాలాంధ్ర-పలమనేరు: స్థానిక ఎం బి టీ రోడ్డు సరస్వతి కేఫ్ ఎదురుగా నూతనంగా ప్రతిష్టాపన చేసిన శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి రిటైర్డ్ టీచర్ రమణ ఆధ్వర్యంలోభారీ పూలమాల వేసి దిష్టి నివారణ కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. విగ్రహ దాత వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆకుల గజేంద్ర ప్రసాద్ చే స్థాపించబడినది. ఈ కార్యక్రమంలో పుష్పాల వెంకటేశ్వర్లు,శ్యామ్,శివకుమార్,కోదండ, రెడ్డి ప్రసాద్ లక్ష్మీపతి, తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీ ఫలితాలు విడుదల

విశాలాంధ్ర-పలమనేరు: తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి జాతీయస్థాయిలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీ ఫలితాలను శనివారం సంస్థ అధ్యక్షులు పి తులసి నాదం నాయుడు ప్రకటించారు. హైదరాబాదుకు చెందిన సాయి హర్షిత అభిషేక్ సంకీర్త అక్షిత్ చౌడేపల్లి కి చెందిన వర్షిణి ముషీరాబాద్ కు చెందిన శ్రీయన్ పంజానికి చెందిన చరిష్మా భాను మోహిదీపట్నంకు చెందిన రాజమహిత్ రెడ్డి పలమనేర్ కు చెందిన రాజేష్ గగన దీపిక అనంతపురం జిల్లాకు నార్పలకు చెందిన ఆకుల లక్ష్మీరాయ్ గంగవరంకు చెందిన మధురాక్షి సాజియా సాయి నగర్ కు చెందిన రాజేష్ సంగారెడ్డికి చెందినక్షితిష్ మణికొండ కు చెందిన శ్రీనివాస్ కూర్మాయకు చెందిన రమ్యశ్రీ చింతమాకుల పల్లెకు చెందిన డింపుల్ పుదీపట్ల కు చెందిన ధనంజయ ఎంపికయ్యారన్నారు. వీరందరికీ ఈనెల 21వ తేదీ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ప్రశంస పత్రాలు జ్ఞాపికలు అందిస్తామన్నారు.

ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా విజయ్ కుమార్

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ ఆంధ్ర రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా డాక్టర్ విజయ్ కుమార్ నియమించినట్లు ఆ సంస్థ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ బిషప్ శ్యాముల్, ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు సురేంద్రబాబు నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిత్తూరు నగరం వివి గార్డెన్ ప్రాంగణంలో జీసస్ విక్టరీ మినిస్ట్రీస్ చిత్తూరు వారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి 50 మంది దైవ సేవకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారిని దర్శించి మాట్లాడుతూ రాష్ట్రంలోని దళిత క్రైస్తవులకు ఎస్సీ హెూదా కల్పించడమే ధ్యేయంగా పోరాడేందుకు ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ సంస్థ పోరాడుతుందని తెలియజేశారు, ఈ సమావేశంలో ఏఐసిఎఫ్ ఆంధ్ర రాష్ట్ర లీగల్ చైర్మన్ రాజశేఖర్ ఏఐసిఎఫ్ కృష్ణ, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల వర్కింగ్ ప్రెసిడెంట్ పోలిమెట్ల దానియల్, ఏపీ స్టేట్ ఉమెన్స్ వింగ్ ఇంచార్జ్ సాలి సుకన్య పాల్, పాస్టర్ పాల్ నెహెమ్యా, దైవజనురాలు ఫిబా జెస్సికా, దైవ సేవకులు కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాజ్యాంగ వ్యతిరేకంగా పాలన

ప్రజల హక్కుల కాలరాత ప్రతిపక్షాల అణిచివేత - ప్రమాదంలో ప్రజాస్వామ్యం
అనపర్తి సంఘటనను నిరసిస్తూ నల్ల బ్యాడ్జిలు ధరించి కలలకు గంతలు కట్టుకుని తెదేపా నాయకుల నిరసన
అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పణ

విశాలాంధ్ర-పలమనేరు: రాష్ట్రంలో రాజ్యాంగ మౌలిక స్వరూపానికి వ్యతిరేకంగా పాలన సాగుతున్నదని పలమనేరు తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తూ.గో జిల్లా అనపర్తిలో సభ నిర్వహించకుండా పోలీసులే అడ్డుకోవడన్ని నిరసిస్తూ పట్టణంలోని పద్మశ్రీ సర్కిల్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతి పత్రాన్నిఅందజేశారు. అనంతరం నల్ల బ్యాడ్జిలు ధరించి కళ్ళకి గంతలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణ నాయకులు ఆర్ బి సి కుట్టి, గిరిబాబు, గ్యాస్ నాగరాజులు ప్రశాంగించారు. అనపర్తిలో ఉదయం సభకు అనుమతిఇచ్చి సాయంత్రం అనుమతి లేదంటూ సభను అడ్డుకోవడం దారుణమన్నారు. పోలీసులే టీడీపీ కార్యకర్తల్ని రెచ్చగొట్టి వారిపై లాఠీ చార్జీ చేసి శాంతి భద్రతలకు విఘాతం కల్పించారన్నారు. జెడ్ ప్లస్ రక్షణ ఉన్న చంద్రబాబు నాయుడు వస్తుంటే ట్రాఫిక్ క్లియర్ చేయాల్సిన పోలీసులే ఆయన కాన్వాయికి అడ్డంగా రోడ్డుపై ధర్నాకు కూర్చున్నారన్నారు. ఇలాంటి ఘటనలు దేశంలో ఎక్కడా జరిగిన దాఖలాలు లేవని స్వతంత్రంగా పనిచేయాల్సిన పోలీసులు అధికార యంత్రాంగం ప్రభుత్వ పెద్దల ఒత్తిళ్లకు తలొగ్గి చట్టాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇటువంటి చర్యలతో రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని దేశంలో ఎక్కడా లేని విధంగా మూడున్నరేళ్ల నుంచి ఆంధ్రప్రదేశ్ లో అడుగడుగున రాజ్యాంగ ఉల్లంఘన చట్టాల ధిక్కరణ జరుగుతోందన్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రజలకు రాజ్యాంగం ప్రసాదించిన హక్కుల్ని కాలరాస్తూ సామాన్య ప్రజల నుంచి ప్రతిపక్ష పార్టీ నేతల వరకు అందరిని వేధింపులకు గురి చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలుఅవినీతిని ప్రశ్నిస్తే అక్రమ కేసులతో వేధిస్తున్నారని ప్రతిపక్ష పార్టీలు సభలు సమావేశాలు నిర్వహించకుండా జీవో నెం.1 తెచ్చి నియంతృత్వంగా వ్యవహరించడం ఎంత వరకు సమంజసమన్నారు. రాజ్యాంగం ప్రకారం దేశంలో ప్రతి పౌరునికి భావ ప్రకటనా స్వేచ్ఛ ఉందని కానీ వైసీపీ పాలనలో మాత్రం రాష్ట్రంలో ప్రజలు కనీసం నోరు తెరచి తమ అభిప్రాయాన్ని చెప్పలేని దుస్థితి నెలకొందన్నారు. ప్రతిపక్ష పార్టీలు సభలు సమావేశాలు నిర్వహించకుండా పోలీసుల చేత అడ్డంకులు సృష్టిస్తున్నారని శాంతి భద్రతలు కాపాడాల్సిన పోలీసుల చేత శాంతి భద్రతలకు విఘాతం కల్గించేలా చేస్తున్నారన్నారు. భవిష్యత్ లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఇంతకుఇంత పరిహారం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. తెదేపాకు వస్తున్న ఆధరణను చూసి ఓర్వలేక ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడుతున్నదని భవిష్యత్ లో మూల్యం చెల్లించక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్రహ్మణ్యం గౌడ్, ఖాజా పీర్, మదన్, శ్రీధర్,లోకేష్, రూరల్ నాయకులు నాగరాజు రెడ్డి, గణేష్, పెద్దబ్బ,రామూర్తి, సుబ్రహ్మణ్యం పిళ్లై,గంగవరం నాయకులు గిరిధర్, రెడ్డప్ప, గోపాల్,యుగంధర్,అరుణ్, అశోక్, రవి, పర్వీన్, నదీమ్, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

శివనామస్మరణతో మార్మోగిన శైవాలయాలు -శివ పార్వతులకు వైభవంగా కల్యాణోత్సం

విశాలాంధ్ర - కార్వేటినగరం: మహా శివరాత్రి వేడుకలను పురస్కరించుకుని శని వారం శైవ అలయాలు శివనామర్మరణతో మార్మోగింది. కార్వేటి నగరం ప్రసిద్ధ స్కంధపు ష్కరిణీ వద్ద వెలసి ఉన్న శ్రీతంగమేశ్వరస్వామి ఆలయంలో ఉదయం 8 గంటలకు స్వామివారి మూల విరాట్ను వేద మంత్రాల నడుమ పాలు, పెరుగు, చందనం, తేనే, నారికేళీ జలాలు వంటి సుగంధ ద్రవ్యాలతో అభిషేకించారు. అనంతరం స్వామివారిని పట్టు వస్త్ర సుగంధ భరిత పుష్పమాలికలతో పాటు విశేష ఆభరణాలతో సుందరంగా అలంకరించి భక్తులకు ధర్శన భాగ్యం కల్పించారు. ఈ క్రమంలో స్థానికులే కాకుండా సమీప గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ నిర్వాహకులు టీ.నాగశయనం ఉటుంబ సభ్యులు, అలాగే అంభరిషీరాజు కుటుంబ సభ్యులు, గంగారావు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్న ప్రసాదాలను పంచిపెట్టారు. మద్యాహ్నాం అన్నధానం చేపట్టారు.- వైభవంగా శివపార్వతుల కళ్యాణం మహా శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని తంగమేశ్వరస్వామి ఆలయంలో శివపార్వతుల ఉత్సవ మూర్తులను పట్టు వస్త్రాలు, సుగంధ భరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరిం వేద పండితులు వేద మంత్రాల నడుమ, వైభవంగా కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. దీంతో అధిక సంఖ్యలో దంపతులు, భక్తులు కళ్యాణోత్సవంలోపాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.మండలంలోని సుద్దగుంట సమీపంలో వెలసి ఉన్న శిష్టా సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వరస్వామి ఆలయం, కాశీవిశ్వేశ్వర ఆలయం, డైట్లో వెలసి ఉన్న శ్రీఉమామహేశ్వరస్వామి ఆలయం, పాదిరికుప్పం సమీపంలోనే చెరువు కట్టపై వెలసి ఉన్న శివాలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు జరిగాయి.

టిడిపి కార్యకర్తలపై పోలీసులు లాటి ఛార్జ్ చేయడం దారుణం

విశాలాంధ్ర - కార్వేటినగరం : తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గంలో జాతీయ టిడిపి అధ్యక్షులు చంద్రబాబు నాయుడు పర్యటనకు శుక్రవారం అడుగడుగునా అడ్డుకోవడం, కార్యకర్తలపై పోలీసుల లాఠీచార్జి చేయడం దారుణమని టిడిపి పార్టీ మండల అధ్యక్షులు చెంగ్రాయల్ యాదవ్, కార్యదర్శి రాజేంద్రరెడ్డి అన్నారు. శనివారం గాండ్లమిట్ట కూడలి వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎవరైనా సమావేశలు పెటుకోవచ్చున్నరు. వైసిపి ప్రభుత్వంలో అక్రమ కేసులు, అవినీతి పెరిగిపోయిందన్నారు. పోలీసులు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నాగేశ్వరరాజు, జీడి నెల్లూరు బీసి సంఘం అధ్యక్షులు రవి యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్, టిడిపి సీనియర్ నాయకుడు వాసుదేవ రెడ్డి, దాము, మైనారిటీ సెల్ అధ్యక్షులు నౌషాద్, మండల పార్టీ అధ్యక్షులు సోము, రాము, కరుణాకర్, చెంగ్రాయల్, సందని, చెల్లయ్య, శివ, పరందాం, బాలాజీ, సోమశేఖర్, భీమయ్య,తదితరులు పాల్గొన్నారు.

నానితో టిడిపిలోని బీసీలకు అన్యాయం

విశాలాంధ్ర -చిత్తూరు: తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు పులివర్తి నాని వ్యవహార శైలి కారణంగా చిత్తూరు నియోజకవర్గంలో టిడిపి బీసీ నేతలకు అన్యాయం జరుగుతున్నదని చిత్తూరు టౌన్ బ్యాంక్ మాజీ అధ్యక్షులు షణ్ముగం ఆరోపించారు. శనివారం ఆయన చిత్తూరులో విలేకరులతో మాట్లాడుతూ నాని కారణంగా చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గంలో పలువురు బీసీ నేతలు తెలుగుదేశం పార్టీ దూరమయ్యారన్నారు. తనపై కూడా వ్యక్తిగత కక్షతో పార్టీ పదవి నుంచి తప్పించారన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర చిత్తూరు నగరంలో విజయవంతం కాకపోవడానికి ప్రధాన కారణం నాని నేనని ఆరోపించారు. తాను 34 సంవత్సరాల గా తెలుగుదేశం పార్టీకి కృషి చేశానని అయితే చెప్పుడు మాటలు విని పార్టీ అధినాయకత్వం కూడా తనకు చెప్పకుండానే కనీసం షోకాజ్ నోటీసు ఇవ్వకుండానే పార్టీ పదవి నుంచి తప్పించడం విచారించ దగ్గ విషయం అన్నారు. అందుకే ముందుగానే తాను తెలుగుదేశం పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్టు తెలిపారు. గతంలో జరిగిన చిత్తూరు నగరపాలక సంస్థ ఎన్నికల్లో పులివర్తి నాని, ఎమ్మెల్సీ దొరబాబుల సొంత స్థానాల్లో వైసీపీ పార్టీ అభ్యర్థులు ఏకగ్రీవంగా కార్పొరేటర్లు ఎన్నికయ్యారని అప్పుడు పార్టీ అధిష్టానం వీరిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. తాను ప్రస్తుతానికి ఏ పార్టీ లో చేరబోనని బీసీల హక్కుల కోసం పోరాటం చేస్తానన్నారు

గో సంరక్షణ ట్రస్ట్ కి విరాళం

విశాలాంధ్ర - ఐరాల : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం నందు గల గో సంరక్షణ ట్రస్ట్ కి బెంగళూరు వాస్తవ్యులు లక్ష్మి నారాయణ 1,00,116 రూపాయలు డిడి రూపంలో ఆలయ పర్యవేక్షకులు శ్రీధర్ బాబు దగ్గర అందజేశారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

త్వరగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయించాలి

నగర కమిషనర్ అరుణ

విశాలాంధ్ర - చిత్తూరు: జగనన్న హౌసింగ్ కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయించాలని చిత్తూరు నగర కమిషనర్ . జె అరుణ హౌసింగ్, అమినిటీ కార్యదర్శులను ఆదేశించారు. శనివారం కమిషనర్ నగరపాలక పరిధిలోని తేనెబండ హౌసింగ్ లేఔట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా లేఔట్ లో జరుగుతున్న ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. వారి అవసరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హౌసింగ్, సూపర్వైజర్ అధికారులు, అమినిటీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. వారాంతపు లక్ష్యాలు పూర్తి చేయడం ద్వారా ఉగాది నాటికి అనుకున్న మేర ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి.. ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలన్నారు. వివిధ దశలో సాగుతున్న నిర్మాణాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ.స్టేజ్ కన్వర్షన్లు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శ్రీధర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు చిన్నయ్య, నరసింహ, అమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి
మహా శివరాత్రి వేడుకలు
కాణిపాకం దేవస్థానం తరుపున పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే ఎంఎస్ బాబు

విశాలాంధ్ర - ఐరాల:చిత్తూరు జిల్లా ఐరాల మండలం నాగవాండ్లపల్లి గ్రామ పంచాయతీ, ఐరాల మఠంపల్లి మిట్ట శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వాముల వారి ఆలయం, శనివారం మహాశివరాత్రి సందర్భంగా స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం తరుపున పట్టు వస్త్రాలు పూతలపట్టు ఎమ్మెల్యే ఎం.ఎస్ . బాబు మరియు ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి సమర్పించారు. ఈ సందర్భంగా వంశ పారంపర్య ధర్మకర్త ఏ. ధన చంద్రారెడ్డి, సీనియర్ నాయకులు పూజారి మోహన్ రెడ్డి మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికి స్వామి వారి ప్రత్యేక దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం పూజారి మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో శివాలయంలో రుద్రాభిషేకం నిర్వహించి, స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి, భక్తులకు స్వామివారు ప్రసాదాలు అందజేశారు. రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బుజ్జి రెడ్డి, కాణిపాకం సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి,ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, ఎంపీటీసీ 35 యర్లంపల్లి లతరాజేష్ రెడ్డి, వైస్ ఎంపీపీ నిత్య సురేష్ రెడ్డి, స్థానిక సర్పంచ్ శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ నాగరాజ, రవి రెడ్డి, జిల్లా నాయకులు ఓబుల్ రెడ్డి, ఐరాల మండల సచివాలయాల కన్వీనర్ ప్రతాపరెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు చంద్ర రెడ్డి, ఉమాపతి రెడ్డి, సురేంద్ర రెడ్డి,నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షుడు హరీష్ రెడ్డి,నియోజకవర్గ బీసీ సెల్ కన్వీనర్ శేఖర్, మండల సేవాదళ్ అధ్యక్షుడు బ్రహ్మ తేజ, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బుల్లెట్ రాము, ఐరాల మండల స్టూడెంట్స్ వింగ్ అధ్యక్షుడు ఢిల్లీ ప్రతాప్ మరియు ఐరాల, నాగవండ్లపల్లి, 35 యర్లం పల్లి, మొరంపల్లి, పాత పాల్యం, పంచాయితీ ల సర్పంచులు, ఎంపీటీసీలు మరియు పరిసర గ్రామస్తులు పాల్గొన్నారు.

రాష్ట్రంలోరాజ్యాంగ హక్కులను కాపాడాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

విశాలాంధ్ర - ఐరాల : తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం లో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని పోలీసులు అడ్డంకులు సృష్టించి,భారత రాజ్యాంగ హక్కులను,పౌర హక్కులను భంగం కలిగిస్తూ రాక్షస పాలన సాగుతోందని.ఐరాల మండలంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వడ్లపాటి గిరిధర్ బాబు ,మాజీ జడ్పీటీసీ సభ్యులు లత ,పార్లమెంట్ కార్యదర్శి దేవా జి, మండల యూనిట్ ఇంచార్జిలు దయానంద మందడి,శ్రీనివాసులు, శేషాద్రి నాయుడు... బాబు నాయుడు,ప్రహ్లాద నాయుడు,మైనార్టీ సెల్ నాయకులు జలీల్,ఖయ్యూమ్, హమద్,మొబాషా, మండల నాయకులు పార్లమెంట్ నియోజకవర్గ యువత కార్యదర్శులు వీరభద్ర ,ప్రసాద్.. బాలాజీ, శివ,చలపతి, కృష్ణమూర్తి, చంద్రకుమార్, సుధాకర్,`ెండ్డప్ప, మధు,కృష్ణయ్య,మండల యువత నాయకులు తనుజ్ రమేష్ బాబు,ధరణి నాయుడు,కరీంబాష తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర- చిత్తూరు : జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం నిర్వహించినట్లు జడ్పి సీఈఓ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు అధ్యక్షతన ఉదయం 10 గంటలకు ఈ సమావేశం ప్రారంభమవుతుంది పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఎన్నికల నియమావళి అనుగుణంగా ఈ సమావేశం జరుగుతుందని, ఈ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి రాష్ట్ర మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆర్కే రోజా లతోపాటు ఎంపీలు ఎమ్మెల్యేలు జడ్పిటిసిలు ఎంపీపీ లు వివిధ శాఖ అధికారులు హాజరుకానున్నట్లు తెలిపారు.

నిత్యవసర వస్తువులు పంపిణీ

విశాలాంధ్ర -చౌడేపల్లి: మండలంలోని దుర్గ సముద్రం పంచాయతీ సిజిఎఫ్ కాలనీలో కాపురం ఉన్న గిరిజనుల కుటుంబాలకు శనివారం శివరాత్రి రోజున ఐదు కుటుంబాలకు రూరల్ అర్బన్ పూర్ పీపుల్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా ఉచితంగా నిత్యవసర వస్తువులు చిన్న మొత్తంలో నగదు గిరిజనులకు సొసైటీ వారు అందించారు వంట నూనె పప్పు బెల్లం ఉప్పు సోపులు పేస్టు బ్రష్ పాలు పండ్లు బిస్కెట్లు అందించారు మునెమ్మ ప్రేమ లీలావతి ఎర్రప్ప మునికృష్ణ ఈశ్వరమ్మ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు సొసైటీ వారు నిరుపేద గిరిజనులు ఎక్కడున్నా వారి కుటుంబాల వద్దకే వెళ్లి ఆర్థిక సహాయాన్ని అందిస్తామని తెలిపారు.

శివనామస్మరణంతో మారుమ్రోగిన శివాలయాలు

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు:- పులిచెర్ల మండలం దేవళంపేట శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం, రెడ్డివారిపల్లి శివాలయం, కల్లూరు చంద్రమౌళీశ్వర స్వామి ఆలయాలలో శనివారం మహా శివరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఆయాఆలయాల్లో ఉదయం పంచామృతాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. సాయంకాలం మహా దీపారాధన నిర్వహించి స్వామివారికి గిరిజా కళ్యాణంవేద మంత్రాలతో జరిపారు.రెడ్డివారి పల్లి దేవళంపేట శివాలయాలను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి సందర్శించి స్వామివారిని దర్శించు కున్నారు.ఆలయాలకు విచ్చేసిన మంత్రికి ప్రధాన అర్చకులు శ్రీనివాస మూర్తి ,ప్రకాష్ స్వామి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

ఇద్దరు దొంగలు అరెస్టు

20 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

విశాలాంధ్ర -చిత్తూరు: చిత్తూరు జిల్లా పలు ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడుతున్న ఇద్దరిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 20 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు చిత్తూరు డిఎస్పి శ్రీనివాసమూర్తి తెలిపారు. చిత్తూరు జిల్లా పరిసర ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలు చోరీ గురవుతున్నట్లు పలు ఫిర్యాదులు అందాయని, దీంతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి నిఘా ఉంచామన్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం చిత్తూరులోని పివికేన్ కాలేజ్ వద్ద ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పద స్థితిలో సంచరిస్తున్నట్లు సమాచారం రావడంతో వెంటనే వెళ్లి తమిళనాడు రాష్ట్రం వేలూరు చెందిన ప్రకాష్, శరణమూర్తి , లను అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించగా, పివికేఎన్ కాలేజ్ సమీపంలోని ముళ్ల పొదల్లో దాచి ఉంచిన 20 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్టు వివరించారు. వీరిని అరెస్ట్ చేసి రిమాండ్ కుపంపినట్లు డిఎస్పి తెలిపారు.

వైభవంగా మహాశివరాత్రి పూజలు

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు:మహాశివరాత్రి పురస్కరించుకొని మండలంలోని మహదేవ మంగళం సిద్దేశ్వర కొండ కొత్రకోన వేల్కూరు తదితర ఆలయాలలో శనివారం నాడు ఆ మహా శివునికి పూజలు అభిషేకాలు హెూమాలు రుద్రాభిషేకాలు తో శివ నామస్మరణతో ఆలయాలన్నీ భక్తులతో నిండిపోయాయి ఈ సందర్భంగా ఆలయాలను విద్యుత్ దీపాలతో వివిధ పూలతో సుందరంగా అలంకరించారు అదేవిధంగా అన్నదాన కార్యక్రమాలు వీధి నాటకాలు నిర్వహించారు.

కళ్లకు గంతలుకట్టుకొని నిరసన

విశాలాంధ్ర - వి. కోట: మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తూర్పు గోదావరి జిల్లా అనపర్తి లో చేపట్టిన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోవడం పై శనివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలుపుతూ అధికార ప్రభుత్వ తీరును దుయ్యబట్టారు. కార్యక్రమానికి ముందస్తుగా అనుమతి ఇచ్చిన పోలీసులు కార్యక్రమాన్ని అడ్డుకోవడం దారుణంగా అభివర్ణించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రంగనాథ్, తెలుగు యువత మండల అధ్యక్షుడు ధీరజ్, మాజీ ఏఎంసీ చైర్మన్ రామచంద్రనాయుడు,మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమర్ షేక్, పట్టణ కార్యదర్శి ముకుందం నాయుడు, నాయకులు నాగభూషణం, సోము, లక్ష్మణ్, ఒన్ రుపీ జిరాక్స్ ఉదయ్, సర్పంచ్ విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

విశాలాంధ్ర - పుంగనూరు:-రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలి యని వాహనం ఢీకొని పలమనేరు యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి చిత్తూరు జిల్లా పలమనేరు మండలం ఎం సి పాలెం కు చెందిన అంజాద్ భాష కుమారుడు అధిల్18 పుంగనూరు ఎంబిటి రోడ్డులో ఒక చికెన్ సెంటర్లో పనిచేస్తూ శనివారం రోజున తిరుగు ప్రయాణంలో భాగంగా ద్విచక్ర వాహనంలోమండలంలోని టోల్ ప్లాజా సమీపాన హైవే రోడ్డుపై వెళుతుండగాఎదురుగా వస్తున్న గుర్తుతెలియనిలారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ద్విచక్ర వాహనం పెట్రోల్ ట్యాంక్ పేలి మంటలు ఏర్పడి ఆ యువకుడు సజీవ దహనం కావడం జరిగిందని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

19న యూపీఎస్సీ ఇంజనీరింగ్ సర్వీసెస్ ప్రిలిమ్స్ 2023 పరీక్షలు: ఆర్డీవో

విశాలాంధ్ర- తిరుపతి : ఈనెల 19న ఆదివారం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇంజనీరింగ్ సర్వీసెస్ 2023 ప్రిలిమ్స్ పరీక్షలు జిల్లాలో రెండు కేంద్రాలలో నిర్వహించనున్నట్లు ఏర్పాట్లను పగడ్బందీగా చేపట్టాలని తిరుపతి రెవిన్యూ డివిజనల్ అధికారి కనక నరసారెడ్డి అన్నారు. శనివారం ఉదయం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో పరీక్షల నిర్వహణపై కస్టోడినిగా వ్యవహరిస్తున్న ఆర్డీవో , యూపీఎస్సీ అండర్ సెక్రటరీ బి కే సింగ్ కలసి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఆర్డీవో మాట్లాడుతూ ఎస్వి ఆర్ట్స్ కళాశాల వింగ్ ఏ , బి రెండు కేంద్రాలలో నిర్వహించనున్నామని 822 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారని నిర్వహణ ఏర్పాట్లు పగడ్బందీగా చేపట్టాలని తెలిపారు. పరీక్ష సమయానికి 10 నిముషాల ముందే ప్రధాన గేట్లు మూసివేస్తారని అభ్యర్థులు పరీక్షా కేంద్రాలు చేరుకోవాలని అన్నారు. రెండు సెషన్లలో ఉదయం 10 గంటల నుండి 12 వరకు,, మధ్యాహ్నం 2 గంటల నుండి 5 వరకు నిర్వహించనున్నామని పరీక్షా సమయాలలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. పోలీస్ బందోబస్తు, పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు ఏర్పాటు వంటివి చూడాలని సూచించారు. ఈ సమీక్షలో తహసిల్దార్లు దస్తగిరి , హనుమాన్ నాయక్ , పరీక్ష కేంద్రాల సూపర్వైజర్లు ఎస్ వి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ నారాయణమ్మ, ప్రొఫెసర్ సుబ్రమణ్యం, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై చంద్రశేఖర్, విద్యుత్ శాఖ ఏఈ శంకర్ రెడ్డి, డిటి లక్ష్మీనారాయణ , రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

జడ్పీటీసీ మనోభావాలను దెబ్బ తీసిన వారిపై చర్యలు తీసుకోవాలి

కులనిర్మూలనపోరాటసమితి జిల్లా అధ్యక్షులు కావలి బాలయ్య

విశాలాంధ్ర-చిల్లకూరు: చిల్లకూరు జడ్పీటీసీ సభ్యులు మన్నెం శీనయ్యను అవమానించిన వారిపై, ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు, తిరుపతి జిల్లా ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం ప్రారంభించలేదని ఇది చాలా బాదకరమని కావలి బాలయ్య చిల్లకూరులో విలేకరులతో అన్నారు. దళిత జడ్పీటీసీ కూర్చునే కుర్చీలో అహంకారంతో ఉద్దేశపూర్వకంగా మూత్ర విసర్జన చేయడంపై కఠిన చర్యలు తీసుకోవాలని, చట్టం ప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. ఈ సంఘటన స్థలానికి చేరుకుని, నిజనిర్ధారణ చేసిన కావలి బాలయ్య తో , జిల్లా కోశాధికారి నక్కా పోలయ్య , సభ్యులు భాస్కర్ ఉన్నారు.

వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం లో శివరాత్రి వేడుకలు

విశాలాంధ్ర- తిరుపతి : స్థానిక జీవకోన లోని జీవలింగేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో వెలిసిన జగద్గురు శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి సమేత శ్రీ శ్రీ శ్రీ గోవిందాంబ ఆలయం నందు శివరాత్రిని పురస్కరించుకొని ఉదయం 6 గం॥ఎలకు అభిషేక అలంకరణ మరియు మధ్యాహ్నం 12 గం॥ఎల నుండి అన్నదాన కార్యక్రమం విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్.విశ్వనాథ్ రెడ్డి ఆధవర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తులసి విశ్వనాథ్ రెడ్డి,విశ్వ చందన్ రెడ్డి,రాజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నందివాహనంపై పరమశివుని వైభవం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని శనివారం రాత్రి గంగాభవానీ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి నందిపై పురవిహారం చేశారు. ఆదిదేవుని దేవేరి పార్వతీదేవి సింహ వాహనం అధిష్టించి స్వామి వారిని అనుసరించారు. అంతకు మునుపు శివ, పార్వతులను అలంకార మండపంలో స్వర్ణాభరణాలతో సుందరంగా అలంకరింపచేశారు. స్వామి, అమ్మవార్లకు ఆలయ పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను నంది. సింహ వాహనాలపై అధిష్టించి పురవిహారానికి తీసుకువచ్చారు. విద్యుత్ దీప కాంతుల వెలుగులో స్వర్ణాభరణాలతో ధగధగ లాడుతున్న పార్వతీ పరమేశ్వరులను వీక్షించడానికి భక్తులకు రెండు కనులు చాలలేదు. స్వామి, అమ్మవార్లకు భక్తులు కర్పూర హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మహాశివరాత్రి పర్వదినం పురస్కరిం చుకుని శనివారం శ్రీకాళహస్తి పట్టణంలోని సూపర్ బజారు కూడలిలో గల కృష్ణారెడ్డి మండపం వద్ద గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహాశివరాత్రి పర్వదినాన ప్రతి యేటా గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేస్తుంటామన్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు అన్నదానం చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షుడు తిరకాల పురుషోత్తం గౌడ్, కార్యదర్శి జడపల్లి గోపాల్ గౌడ్, శ్రీకాళహస్తి గౌడ్ సంఘ అధ్యక్షుడు అత్తిరాల శ్రీరాములు గౌడ్, కార్యదర్శి అత్తిరాల భాస్కర్ గౌడ్, తిరుకాల వెంకటముని గౌడ్, అట్లా పురుషోత్తం గౌడ్, నాగరాజు గౌడ్, ఉదయగిరి మోహన్ గౌడ్, వేణు గౌడ్, గణేష్ గౌడ్, మునిశేఖర్ గౌడ్, అయ్యప్ప గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవం... శివోత్సవం

ఎటు చూసినా శివ నామస్మరణే -వేలాదిగా తరలి వచ్చిన భక్తులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: 'హర హర మహదేవా... శంభో శంకరా' అంటూ శివనామస్మరణలు... స్వర్ణాభరణాలతో దేదీప్యమానమై వెలుగుతున్న శివపార్వతులను చూసి తరించి పోయే భక్తజనం... స్వర్ణముఖినదిలో పుణ్యస్నానాలు...పితృదేవతలకు తర్పణం సమర్పించే భక్తులు... శంఖం పూరించే జంగం దేవరలు... ఇలా ఎటు చూసినా భక్త జన సందోహమే. మహాశివరాత్రి సందర్భంగా సద్యోముక్తి క్షేత్రం శివనామ స్మరణతో మార్మోగింది.శ్రీకాహస్తీశ్వర ఆయలంలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని శనివారం వాయులింగేశ్వరుడు నిత్యాభిషేక మూర్తియై భక్తులకు దర్శనమిచ్చారు. పండుగ వేళ స్వామి వారికి ఉదయం ప్రథమ, ద్వితీయ కాలాభిషేకాలతో పాటు ఉచ్చికాలాభిషేకం, సాయంత్రం ప్రదోష కాలాభిషేకం నిర్వహించారు. అదేవిధంగా స్వామివారికి నవాభిషేకాలు చేశారు. మహాశివరాత్రి పురస్కరించుకుని వేకువ జామున 2గంటలకే మంగళ వాయిద్యాలు, మేళ తాళాల మధ్య ఆలయ అర్చకులు పవిత్ర మంత్రోచ్చరణలు చేస్తూ స్వామివారిని మేల్కొలిపారు. ఆ తరువాత గోపూజ నిర్వహించారు. పవిత్రస్నానం చేసిన గోవు స్వామి, అమ్మవార్లను దర్శించుకుంది. ఆ తరువాత సర్వదర్శనానికి అనుమతించారు. ఉదయం 5గంటల నుంచి 10.30గంటల మధ్య స్వామి, అమ్మవార్లకు ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా అభిషేకాలు నిర్వహించారు. రుద్రాభిషేకంతో పాటు క్షీరాభిషేకం, పచ్చకర్పూర అభిషేకం, పంచామృత అభిషేకం ఒకదాని వెంట ఒకటి స్వామివారికి వరుసగా చేశారు. ఈ అభిషేకాలతో స్వామివారు తన భక్తులకు నిత్యాభిషేక మూర్తిగా తన భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. జ్ఞానప్రసూనాంబ అమ్మవారికి కూడా వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు.

ఎటు చూసినా శివనామస్మరణే

మహాశివరాత్రి పర్వదినాన శ్రీకాళహస్తీశ్వర ఆలయం శివనామస్మరణతో మార్మోగింది. వేకువ జామున 2గంటలకే భక్తులు స్వామి, అమ్మవార్ల దర్శనం కోసం బారులు తీరారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ప్రత్యేక దర్శనం కోసం టికెట్లు కొనుగోలు చేసిన వారికి దక్షిణ గోపురం మార్గం నుంచి అనుమతించారు. మహాలఘు దర్శనం ఏర్పాటు చేయడం వలన వీలైనంత త్వరగా భక్తులు దర్శనం చేసుకున్నారు. స్వామి, అమ్మవార్ల దర్శనానంతరం భక్తులను బయటకు పంపడానికి స్ఫటికలింగం సమీపంలో మృత్యుంజయుని వద్ద ప్రత్యేక మార్గం ఏర్పాటు చేశారు. దర్శనం చేసుకున్న భక్తులు వీలైనంత వరకు మహాద్వారం వైపు రాకుండా చర్యలు తీసుకున్నారు. స్వామి, అమ్మవార్లను దర్శనం చేసుకునే సమయంలో భక్తులు 'ఓం నమ:శివాయ... హరహర మహదేవా శంభోశంకరా' అంటూ పరమేశ్వరుని స్మరించుకున్నారు.

అంతా గందరగోళం

మహాశివరాత్రి పర్వదినాన ముక్కంటి ఆలయంలో సమన్వలోపం కారణంగా అంతా గందరగోళం నెలకొంది. పోలీసులు, ఆలయ ఉద్యోగులు ఎవరికి తోచినట్లు వారు నడుచుకున్నారు. తమకు అనుకూలమైన వారికి అడ్డదారుల్లో దర్శనాలకు అనుమతించడంతో సామాన్య భక్తులు బాగా ఇబ్బందులు పడ్డారు. దర్శనం కోసం గంటల కొద్దీ క్యూలైన్లలో పడిగాపులు కాయాల్సి వచ్చింది. ఎవరికి పడితే వారికి డ్యూటీ పాసులు ఇచ్చేశారు. ఆలయ ఉద్యోగులు కంటే బయట వారిదే పెత్తనం ఎక్కువైంది. వీరిని నియంత్రించడానికి పోలీసులు అనేక అగచాట్లు పడాల్సి వచ్చింది. ఆలయంతో సంబంధం లేని వారికి డ్యూటీ పాసులు ఇవ్వడం విమర్శలకు తావిచ్చింది.

అయిన వారికి మాత్రమే అంతరాలయ దర్శనం

మహాశివరాత్రి సందర్భంగా ముక్కంటి ఆలయంలో రాజకీయ పార్టీల నేతలు నిబంధనలు తుంగలో తొక్కారు. సామాన్య భక్తులకు ఇబ్బందులు కలుగకుండా మహా లఘు దర్శనం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అయితే కొంతమంది రాజకీయ నేతలు ఈ నిబంధన ఉల్లంఘించి... తమ బంధుగణాన్ని, అనుచరులను అంతరాలయ దర్శనానికి తీసుకెళ్లారు. ఇలా పలు పర్యాయాలు చేయడంతో సామాన్య భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవుని వద్ద ఒక్కొక్కరికి ఒక న్యాయమా అంటూ ప్రశ్నించారు. రాజకీయ పార్టీల నేతలు అంతరాలయ దర్శనానికి వెళుతున్నప్పటికీ... ఆలయ అధికారులు అడ్డుకోలేక ప్రేక్షక పాత్ర వహించారు.

భక్తులకు సేవలు

ముక్కంటి ఆలయంలో స్వామి, అమ్మవార్ల దర్శనం సందర్భంగా క్యూలైన్లలో భక్తులకు తాగునీరు, మజ్జిగ, పాలు, బిస్కెట్లు వంటివి అందజేశారు. అడ్డదారుల్లో వచ్చిన భక్తుల వలన మహాద్వారం వద్ద కొద్దిగా ఇబ్బందులు ఎదురయ్యాయి. స్వామి, అమ్మవార్ల గర్భాలయాల్లో నేతి దీపాలు వెలిగించడం వలన మూల విరాట్లు బాగా కనిపించాయి. దీపాల వెలుగులో స్వామి, అమ్మవార్ల మూల విరాట్లను దర్శించుకుని భక్తులు పరవశించి పోయారు. ఈ ఏడాది సుమారు లక్ష మంది భక్తులు దర్శించుకున్నారని ఆలయ అధికారులు అంచనా వేస్తున్నారు.

ఇంద్ర విమానంపై శివయ్య వైభవం మహాశివరాత్రి పర్వదినాన శనివారం ఉదయం గంగాభవానీ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ఇంద్రవిమానంపైనా... ఆయన దేవేరి జ్ఞానప్రసూనాంబ అమ్మవారు చప్పరం పైనా ఊరేగుతూ భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అంతకు మునుపు గంగాభవానీ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని అలంకార మండపంలో దివ్యాబరణాలతో విశేషంగా అలంకరించారు. ఆలయ పురోహితులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి వారిని ఇంద్ర విమానం, అమ్మవారిని చప్పరంపై అధిష్టించి... మంగళ వాయిద్యాలు, మేళ తాళాల మధ్య పురవిహారానికి తీసుకువచ్చారు. మూషిక వాహనంపై వినాయకుడు, శ్రీవల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి, చండికేశ్వరుడు, భక్తకన్నప్ప చప్పరాలపై వీరిని అనుసరించారు. స్వర్ణకాంతులతో ధగధగ వెలిగి పోతూ పురవిహారం చేస్తున్న శివ,పార్వతులను దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. కర్పూర హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఇక ఊరేగింపులో మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ప్రదర్శించే వివిధ కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

రేపు రథోత్సవం...

తెప్పోత్సవం శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా 7వ రోజైన ఆదివారం రథోత్సవం నిర్వహించనున్నారు. ఉదయం 10.30గంటలకు రథోత్సవం ప్రారంభం కానుంది. గంగా భవానీ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి ఒక రథంపైనా... జ్ఞానప్రసూనాంబ అమ్మవారు మరో రథంపైనా ఊరేగనున్నారు. ఇక రథోత్సవం పురస్కరించుకుని ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు తగు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక రాత్రి నారద పుష్కరణిలో శివ, పార్వతులు తెప్పలపై ఊరేగనున్నారు. ఇందుకోసం నారద పుష్కరణిని సుందరంగా తీర్చిదిద్దారు.

కైలాస కోనలో వైభవంగా ప్రారంభం కానున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర -పుత్తూరు టౌన్: నారాయణవనం మండలం అరణ్యం కండ్రిగ పంచాయితీ కైలాస నాథ కోనలో వెలసిన ప్రముఖ పర్యాటక, శైవ క్షేత్రమైన శ్రీ కామాక్షి అంబికా దేవి సమేత కైలాసనాథ స్వామి ఆలయంలో శుక్రవారం నుండి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభం కానున్నాయి. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 18వ తేదీ శనివారం ఉదయం నాలుగు గంటలకు మొదటి గంట, సుద్ది, సుప్రభాత సేవ ఐదు గంటలకు రుద్రాభిషేకం, లలితా సహస్రనామ కుంకుమార్చన, హారతి, ప్రసాద వితరణ 6 గంటలకు స్వామి అమ్మవార్ల సర్వదర్శనము మధ్యాహ్నం12 గంటలకు, సాయంత్రం 6 గంటలకు అర్చన, నైవేద్యం, హారతి, ప్రసాద వితరణ రాత్రి 10 గంటలకు తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే హరికథ కాలక్షేపము జరుగును. రాత్రి 12 గంటలకు మహా వ్యాస పూర్వక, లింగోద్భవ, రుద్రాభిషేకం, బిల్వార్చన 19వ తేదీ ఆదివారం ఉదయం5 గంటలకు మొదటి గంట శుద్ధి,సుప్రభాత సేవ 6 గంటలకు సర్వదర్శనము 10 గంటల స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం, నైవేద్యం హారతి తీర్థప్రసాద వితరణ మహాశివరాత్రి పురస్కరించుకొని పలువురు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కైలాసకోన ఈవో కైలాసకోన టెస్ట్ బోర్డ్ చైర్మన్ సుబ్రహ్మణ్య యాదవ్ ఆలయ కార్య నిర్వహణ అధికారి కృష్ణా నాయక్ లు తెలిపారు. మహాశివరాత్రి ముఖ్య అతిథులుగా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పట్టు వస్త్రం సమర్పించారు జిల్లా జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు, జడ్పిటిసి కోనేటి సుమన్ కుమార్, ఎంపీపీ దివాకర్ రెడ్డి, దేవదాయ ధర్మదాయ శాఖ ఉప కమిషనర్ రాణా ప్రతాప్ లు పాల్గొంటారని ఆలయ చైర్మన్ సుబ్రహ్మణ్యం యాదవ్, ఆలయ కార్య నిర్వహణ అధికారి కృష్ణా నాయక్ తెలిపారు భక్తులు ప్రజలు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మహాశివరాత్రి ని పురస్కరించుకుని కైలాస నాద కోనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టుతున్నట్లు తెలిపారు భక్తులు ప్రజలు ఆలయ ఇఓ కృష్ణ నాయక్ కైలాస్ కోన చైర్మన్ సుబ్రహ్మణ్యం యాదవ్ కమిటీకి సభ్యులు అధికారులు పోలీసు శాఖ బృందం ప్రతిష్టంగా బందోబస్తు ఏర్పాటు చేశారు స్థానిక ప్రజలు భక్తులు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని విధాలుగా భక్తులకు ముక్కు బడులను చెల్లించుకున్నారు.

శ్రీకాళహస్తీశ్వర ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ చే అన్నదానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని శ్రీకాళహస్తీశ్వర ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ వారు శనివారం అన్నదానం చేశారు. అసోసియేషన్ అధ్యక్షులు చెవిరెడ్డి మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. శివయ్య దర్శనం కోసం విచ్చేసిన భక్తులకు ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ యేడు కూడా సుమారు రెండు వేల మందికి అన్న ప్రసాద వితరణ చేశారు. ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యము వారిచే అన్నదానమే కాకుండా... తమ పాఠశాల బస్సులు ద్వారా సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తలను ఆలయం దగ్గరకు తీసుకు వెళ్లే కార్యక్రమం చేశామని వీరు తెలిపారు. శివరాత్రి రోజు భక్తులకు ఇలా సేవ చేయడం తమ వంతు బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సభ్యులు దేరంగుల శ్రీధర్, రవినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఆర్ దాతృత్వం-అన్నదానానికి విరాళం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి : ప్రముఖ సంఘ సేవకులు సామాను శ్రీధర్ రెడ్డి (ఎస్ ఎస్ ఆర్) మరోసారి తన దాతృత్వాన్ని సేవా గుణాన్ని చాటుకున్నారు. శ్రీకాళహస్తి పట్టణం బహుదూర్ పేట కుందేటి వారి వీధిలోని శ్రీ బృహదీశ్వర ఆలయంలో శనివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి బహదూర్ పేట యువత విజ్ఞప్తి మేరకు అన్నదానానికి 25వేల16 రూపాయలు అందజేశారు. అనంతరం బహుదూర్ పేట యువత ఎస్ ఎస్ ఆర్ ను సెలవతో భారీ గజములతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలకు ఎస్ఎస్ఆర్ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేసి ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు అని మహాశివరాత్రి సందర్భంగా యువత అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం శుభ పరిణామం అని చిన్నతనం నుండే సేవా దృక్పథం కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్, ప్రసాద్, పవన్, కుమార్, ప్రదీప్ ,కిషోర్ ,రాఘవ, దిలీప్, ఎస్ఎస్ఆర్ యువత, తదితరులు, పాల్గొన్నారు.

స్పందన కార్యక్రమం రద్దు : కలెక్టర్

విశాలాంధ్ర- తిరుపతి : జిల్లాలో ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి జరగనున్న ఎన్నికలు జరగనున్న దృష్ట్యా మార్చి 21 వరకు ఎన్నికల కోడ్ వున్నందున , అధికారులు ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే స్పందన కార్యక్రమం ఈ నెల తేది లు 20, 27 మార్చి 6, 13, 20 న రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలు పూర్తి అయిన తరువాత స్పందన కార్యక్రమం మార్చి 27 సోమవారం నుండి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని, జిల్లా నలుమూలల నుండి వచ్చే ప్రజలు గమనించాలని జిల్లా కలెక్టర్ ఆప్రకటనలో తెలిపారు.

చేడిమాల శివాలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-చిల్లకూరు: చేడిమాల నాగలింగేశ్వరునికి మహాశివ రాత్రి పర్వదినం సందర్భంగా ఆలయపూజారులు ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహించారు. రాజనేని శీనయ్య , శిరీషమ్మ దంపతులు, కుటుంబ సభ్యులు, అదిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అధికార దర్పంతో ప్రతాప్ రెడ్డి జగన్ భజన

-బిసి వెల్ఫేర్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఉమేష్ రావు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : నరనరాన కుల అహంకారాన్ని జీర్ణించుకుని అధికార దర్పంతో పేట్రేగిపోతున్న యస్సీఈఆర్టీ డైరెక్టర్ ప్రతాప్ రెడ్డి జగన్ భజనలో లీనమైపోయి తన ఉద్యోగ ధర్మాన్ని పక్కన పెట్టేశాడని తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి, బిసి వెల్ఫేర్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్ రావు ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఏ అధికారి చేయనంత అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఊడిగం చేస్తున్న ప్రతాప్ రెడ్డికి ఉపాధ్యాయ వర్గాల సమస్యలు ఏ మాత్రం పట్టవని ఆరోపించారు. కేవలం ఉపాధ్యాయ వర్గాలను భయపెట్టి లొంగదీసుకొని, వైసిపి బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించడానికే ప్రతాప్ రెడ్డి కడపలో తిష్ట వేసి పాఠశాలల తనిఖీ పేరిట నాటకాలాడుతున్నాడని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలోనే గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యాశాఖను జగన్మోహన్ రెడ్డి భజన కార్యకలాపాల రూపకల్పన కేంద్రంగా మార్చివేసి, ఉపాధ్యాయ వర్గాన్ని నిట్టనిలువుగా ముంచుతున్న ప్రతాప్ రెడ్డి ఆగడాలకు చరమగీతం పాడేందుకు ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలు నడుంబిగించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల నియమావళిని సైతం లెక్కచేయకుండా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న యస్సీఈఆర్టీ డైరెక్టర్ ప్రతాప్ రెడ్డి పైన కఠిన చర్యలు తీసుకొని, ఎన్నికలు ముగిసేవరకు రాష్ట్ర బహిష్కరణ విధించాలని ఎన్నికల కమిషన్ ను ఉమేష్ డిమాండ్ చేశారు.

అనపర్తిలో జరిగిన ఘటనపై టిడిపి నాయకులు ధర్నా

విశాలాంధ్ర - చంద్రగిరి : సైకో ప్రభుత్వంలో ప్రజలే కాకుండా రాజకీయ పార్టీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్ర స్థాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని విమర్శలు చేశారు. ప్రజా సమయంలో ప్రతిపక్ష పార్టీలను జగన్మోహన్ రెడ్డి తీవ్ర ఇబ్బందులు గురిచేస్తున్నారని చంద్రగిరి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సుబ్రమణ్య నాయుడు ఆరోపించారు. అనపర్తి జరిగిన ఘటనపై చంద్రగిరిలో తెలుగుదేశం పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రాజ్యాంగం అమలు కాలేదని.. రాజ్యాంగం అమలవుతుందని నిరసన తెలుపుతూ అంబేద్కర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి రమేష్ రెడ్డి మాట్లాడుతూ, పోలీసులే అనుమతి ఇచ్చి పోలీసులే మాజీ ముఖ్యమంత్రి పాదయాత్రను సభను అడ్డుకోవడం దారుణమన్నారు. పోలీసులు ధర్నా చేయడం సిగ్గుచేటని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రిని అడ్డుకోవడం వల్ల ఆరు కిలోమీటర్లు నడిపించడం జరిగిందని, సమావేశంలో ప్రసంగిస్తున్నప్పుడు పోలీసులు మైక్ ను లాక్కునే ప్రయత్నం చేయడం విడ్డూరంగా ఉందని చెప్పారు. పోలీసులు అధికార పార్టీ నాయకుల చేతుల్లో కీలుబొమ్మలా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. అన్ని విషయాలను ప్రజలు గమనిస్తున్నారని భవిష్యత్తులో తగిన విధంగా సైకో ముఖ్యమంత్రి కి బుద్ధి చెబుతారని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీ పరశురామేశ్వర స్వామి పట్టు వస్త్రాలను సమర్పించిన బియ్యపు ఆకర్ష్ రెడ్డి

విశాలాంధ్ర - ఏర్పేడు: గుడిమల్లం గ్రామం నందు ఉన్న శ్రీ పరశురామేశ్వర స్వామి వారికి "శేష వస్త్రాలను"సమర్పించిన శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి కుమారుడు బియ్యపు ఆకర్ష్ రెడ్డి ఈ కార్యక్రమంలో పవిత్ర రెడ్డి బియ్యపు,ఏర్పేడు మండల ఇంఛార్జి కిషోర్ రెడ్డి,ఆలయ చైర్మన్ నరసింహ యాదవ్, ఈఓ రామచంద్ర రెడ్డి,సర్పంచ్ సుబ్రమణ్యం యాదవ్,అశోక్, సాయి,సంతోష్,దినేష్,కుమార్ రెడ్డి,మునిరత్నం నాయుడు, దాము,రమణయ్య, రాజశేఖర్ రెడ్డి,మునికృష్ణ రెడ్డి,మునిరత్నం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.